## జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జాబ్ మేళా

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి అబ్దుస్ సుభాన్**

**వికారాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో గురువారం ఉదయము 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి అబ్దుస్ సుభాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల సంఖ్య సుమారు 320 గలవని, ఎస్‌బీఐ కార్డ్స్ రంగములో బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్, యూనిట్ మేనేజర్, టెలికాలర్స్, బ్యాక్ ఎండ్ టిమ్ (మహిళలకు మాత్రమే) అని తెలిపారు. విద్యా అర్హతలు ఏదైనా డిగ్రీ డీఏ, డీకాం, డీఎస్సీ చేసినవారై ఉండాలని తెలిపారు. హైదరాబాద్, వికారాబాద్ జిల్లాలలోని అన్ని శాఖలలో పని చేయవచ్చన్నారు. ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము వారు పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎ న్నకొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ఫోన్ నెంబరకు సంప్రదించాలని సూచించారు.

**రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్**

**వార్త**

## చిన్నజీయర్ స్వామిని కలిసిన మాజీ మంత్రి చిన్నారెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 15,(ప్రభాతవార్త):** చిన్న జీయర్‌స్వామిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి మంత్రి, ఏఐసీసీ సెకరెటరి, టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి మంగళవారం కలిశారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లో గల చిన్న జీఆర్ స్వామి ఆశ్రమంలో ఆయనను కలిసినట్లు తెలిపారు. చిన్న జీఆర్ స్వామిని మర్యదపూర్వకంగ కలిసట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయ కుడు అదిత్యరెడ్డి, వంశినాగిరెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.


చిన్న జీఆర్ స్వామిని కలిసిన చిన్నారెడ్డి

# జిల్లా పరిషత్ సమావేశానికి
# పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

**- జిల్లా పరిషత్ సభలో ప్రజాసమస్యలపై అడిగేవారు ఏరీ...?**
**- హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్.


కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 15, (ప్రభాతవార్త) :** ప్రతి మూడు మాసాలకు ఒకసారి జరిగే జిల్లా సర్వసభ్య సమావేశానికి తరచుగా ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం పరిపాటిగా మారింది. జిల్లా పరిషత్ సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు జిల్లా స్థాయి అధికారులు కూడా ఏదో ఒక కారణంతో సమావేశానికి దుమ్మ కొడుతున్నా వారిని ప్రశ్నించే నాథుడే కరువైయ్యారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ పరిధిలోని 8 నియోజకవర్గాల్లో ఇద్దరు ముగ్గురు తప్ప అత్యధిక శాతం మంది జడ్పీటీసీలంతా అధికార పార్టీకి చెందినవారు కావడంతో జిల్లా పరిషత్ సమావేశం ప్రతి సారి తూతూ మంత్రంగానే కొనసాగుతుంది. గతంలో ఒకరు ఇద్దరు జడ్పీటీసీలు జిల్లాలోని ఆయా మండలాలతో పాటు ఇతర మండలలో నెలకొన్న ప్రజా సమస్యలపై వాడివేడిగా చర్చించే వారు. ఇక మిగితా అధికార పార్టీ జడ్పీటీసీలు ఏదో సరదాగా జడ్పీ సమావేశానికి హాజరవుతూ మామూలుగా తిరిగి రావడం అనవాయితీగా మారుతుంది. అధికార పార్టీకి చెందిన జడ్పీటీసీలు, ఆయా మండలాల్లో జిల్లా పరిషత్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై ఏ ఒక్కరు కూడా చర్చించిన పాపనా పోవడం లేదు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీలకు ఆయా శాఖల ద్వార వందలాది కోట్లు కేటాయిస్తున్న శాఖల ద్వార పేద ప్రజలకు అందుతున్న అభివృద్ధి ఫలాలపై చర్చించుకోవడం కాని, ఆ పనులపై సమీక్ష నిర్వహించడం కాని సభలో కొనసాగకపోవడం, పైగా ఎమ్మెల్యేలు జడ్పీటీసీలంతా ఒకే పార్టీకి చెందడంతో ఎవరు కూడా నోరు మెదపడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక శాసన సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా జడ్పీ సమావేశాలకు ఒకరు, ఇద్దరు రావడం తప్ప ఏ నాడు కూడా ఎమ్మెల్యేలు జడ్పీ సమావేశానికి హాజరై తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెవడం కాని, ఒకవేళ జిల్లా పరిషత్ నిధులతో కాకుండా ఇతర అభివృద్ధి పథకాల ద్వార జరుగుతున్న అభివృద్ధి ఫలాలను సభ దృష్టికి తీసుకురాకపోవడం విడ్డురంగా ఉందనే అభిప్రాయం అటూ అధికార పార్టీలో, ప్రతిపక్షపార్టీలో వ్యక్తమవుతుంది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి కూడా జిల్లలో ఆయా శాఖల అధికారుల పనితీరు అభివృద్ధి కార్యక్రమాలను సభ దృష్టికి తీసుకురాకుండా ఏదో నమికేవాస్తిగా జడ్పీ సమావేశాన్ని కొనసాగిస్తున్నారన్న విమర్శలు సహితం వెలువెత్తున్నాయి. మంగళవారం రోజు జిల్లా మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు మాత్రమే హాజరయ్యారు. మిగితా శాసన సభ్యులు ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎల్‌బీ నగర్ సుధీర్‌రెడ్డి, రాజేంద్ర నగర్ ప్రకాష్‌గౌడ్, శేరిలింగంపల్లి ఆర్.ఎకె.పూడీ గాంధీ, చేవెళ్ల కాలే యాదయ్య, షాద్‌నగర్ అంజయ్యయాదవ్‌లు మంగళవారం సభకు గైర్హాజరయ్యారు. ప్రతి సారి ఎమ్మెల్యేలు ఏదో ఒక సాకుతో సభకు రాకుండా ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రభుత్వ కార్యక్రమాలను సభ దృష్టికి తీసుకురాకుండా ఉండటం పట్ల అధికార పార్టీలోనే కింది స్థాయిలో విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇక స్థానికంగా జడ్పీటీసీ సభ్యులు కొంత మంది జిల్లాల్లో 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు పంపిణీ చేయాలని శంషాబాద్ తదితర మండలాలకు చెందిన జడ్పీటీసీలు డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యాభ్యాసం నత్తనడకన కొనసాగుతున్నాయని తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మలతో పాటు పలు మండలాల జడ్పీటీసీలు జిల్లా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సరియైన ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన ఆలస్యమవుతుందని తక్షణమే వెంటనే కంట్రాక్ట్ పద్దతిన ఉపాధ్యాయులను తీసుకొని సకాలంలో విద్యాబోధన చేపట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. అబ్దుల్‌పూర్‌మెట్ మండలంలో మైనింగ్ భూములు కోల్పోయిన వారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలని స్థానిక జడ్పీటీసీ పి.దాసుగౌడ్ డిమాండ్ చేశారు. 90 రోజులుగా ధర్నాలు, ఆందోళనలు చేస్తున్న రైతులను ఆదుకోకపోవడం పట్ల ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు స్టే తేలే వరకు నో పీఆర్సీ

**- చైర్‌పర్సనే ఎజెండాపై కోర్టులో ఫిటిషన్ వేశారు**

**- పిఆర్సీ చెల్లింపు జాప్యంలో అధికారుల ప్రమేయం లేదు : తాండూరు ఆర్డీఓ అశోక్‌కుమార్**

**తాండూరు, నవంబరు 15, ప్రభాతవార్త :** కోర్టు స్టే తేలే వరకు కార్మికులకు పీఆర్సీ చెల్లింపు కుదరదని తాండూరు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్, ఆర్డీఓ అశోక్ కుమార్ చెప్పారు. మెజార్టీ కౌన్సిలర్ల తీర్మాణంతో ఆమోదం పొందిన ఎజెండాపై మున్సిపల్ చైర్‌పర్సనే కోర్టులో పిటిషన్ వేసి స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. పిఆర్సీ చెల్లింపులో అధికారుల జాప్యం ఏమీ లేదని స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కార్మికులకు పీఆర్టీ చెల్లింపుపై కోర్టు స్టే ఉందని, ఈ కారణంగానే కార్మికులకు పీఆర్సీ అమలు కావడం లేదని అన్నారు. గత జనవరి 22న మున్సిపల్ కార్యాలయంలో 48అంశాలతో కూడిన ఎజెండాపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎజెండాలోని 23వ అంశంలో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు పెంచిన పిఆర్సీని అమలు పర్చేందుకు పొందుపర్చడం జరిగిందని గుర్తుచేశారు. మున్సిపల్ సమావేశానికి చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న కూడ హాజరుకావడం జరిగిందని, 25మంది మెజార్టీ కౌన్సిలర్ల తీర్మాణంతో ఎజెండాను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఇందకు అన్ని ఆధారాలు కూడా ఉన్నాయని అన్నారు. అయితే, ఆమోదించిన ఎజెండాను వాయిదా వేయాలని మున్సిపల్ చైర్‌పర్సనే కోర్టులో రిట్ ఫిటిషన్ వేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. దీంతో కోర్టు ఎజెండాపై స్టే విధించిందని అన్నారు. కార్మికుల పీఆర్సీకి సంబంధించిన ఎజెండా కోర్టు పరిధిలో ఉన్నందునే పీఆర్సీ అమలు జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ విషయంలో అధికారుల ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. పీఆర్సీ అమలుపై మున్సిపల్ అధికారులకు ఎలాంటి చర్యలు తీసుకునే అధికారం లేదని అన్నారు. కోర్టు ఉత్తర్వులు వచ్చేవరకు ఆగాల్సి వస్తుందని తెలిపారు. కోర్టు నుండి ఉత్తర్వులు వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఆర్సీ అమలుకు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు.

## శ్రీరంగవరం గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-మంత్రి దయాకర్‌రావుకు మేడ్చల్ జడ్పిటిసి శైలజ వినతి**

**మేడ్చల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మేడ్చల్ జడ్పిటిసి శైలజ, గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డిలు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మంత్రి మల్లారెడ్డి సహాయంతో వెళ్లి కలిసినందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా వారు తెలిపారు. అతి తొందరలోనె నిధులు కేటాయిస్తానని మంత్రి హామి ఇచ్చారని, అందుకు ఆయనతో పాటు మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.


మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న జడ్పిటిసి శైలజ, సర్పంచ్ విజయనందరెడ్డి

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**- నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**
**- మీడియ సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ నవీన్ కుమార్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నవీన్‌కుమార్



హత్యకు పాల్పడిన నింధితులు అనిత, రామస్వామిలు

**షాద్‌నగర్, నవంబర్ 15, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గ ఫరూఖ్‌నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామంలో ఓ మహిళ అక్రమ సంబంధం ఏర్పార్చుకొని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటనలో మంగళవారం షాద్‌నగర్ పోలీసులు నిధితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ... హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఫరూక్‌నగర్ మండలం చిల్కమర్రి గ్రామానికి చెందిన పినకుంట అనిత వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం దర్పల్లి గ్రామానికి చెందిన రామస్వామి అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. దీంతో తమకు అడ్డుగా ఉన్న భర్త రవితేజను అడ్డుతొలగించుకోవడానికి భార్య అనిత ప్రియుడితో కలిసి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం భర్తను ఓ ప్రైవేటు వెంచర్‌లోకి తీసుకెళ్లారు. అక్కడ రవితేజకు మద్యం తగించి అదే క్రమంలో మద్యంలో పురుగుల మందు కలిపి రవితేజకు ఇచ్చారు. దీంతో అతను అస్వస్థతకు గురి కావడంతో పట్టణంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకోగా పరిస్థితి విషమించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతుడి తండ్రి చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. అనంతరం పోలీసుల దర్యాప్తులో భార్య అనిత, ఆమె ప్రియుడు రామస్వామిలు కలిసి పథకం ప్రకారమే హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఇద్దరిపై హత్య కేసు నమదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నవీన్‌కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

## అటవీ చట్టం - 2022ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**యాచారం, నవంబర్ 15 ప్రభాతవార్త**
ఎఐకెఎస్ విప్లవకారుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని రైతు సంఘం జెండా దినోత్సవం నిర్వహించాలని అఖిల భారత రైతు సంఘం పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం యాచారం మండల కేంద్రంలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రైతు సంఘం జెండా జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి జెండా ఎగురవేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో అటవీ సంరక్షణ నియమాలు – 2022 పేరుతో ప్రవేశపెడుతున్న సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కోట్లాది మంది గిరిజనులను అడవుల నుండి గెంటేసి వాటిని కార్పోరేట్‌లకు కట్టబెట్టే ప్రమాదకర నిబంధనలు తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షెడ్యూలు ప్రాంతాల్లో విలువైన మైనింగ్, ఖనిజ సంపదను అంబాని, అదాని వంటి కార్పోరేట్‌లకు కట్టబెట్టేందుకు ఈ బిల్లును తీసుకువస్తున్నారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహ, శ్రీశైలం, ఆలంపల్లి నర్సింహ, రమేష్, సత్యనారాయణ, సత్తయ్య, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

## బలహీనంగా ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి : డీడబ్ల్యూఓ లలితకుమారి

**వికారాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఎత్తుకు తగ్గ బరువు లేకుండా బలహీనంగా ఉన్న చిన్నారులను గుర్తించి వారికి బాలామృతం, పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మహిళా శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి కె.లలితకుమారి అన్నారు. మంగళవారం మహిళా శిశు దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం కార్యక్రమం పై స్థానిక మద్దుచిట్టంపల్లిలోని డీపీఆర్సీ భవనంలో జిల్లా స్థాయిలో శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని సేవలు ఒకే యాప్స్ లోకి తీసుకురావడం జరిగిందన్నారు. న్యాట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం అనే యాప్ ద్వారా అన్ని సేవలు ఒకే గొడుగు కిందుకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్నటువంటి సేవలు ఈ న్యాట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పర్యవేక్షణ, ఫీడింగ్ ప్రోగ్రాం పైన అందరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 7 నెల నుండి 59 నెలల మధ్య ఉన్న పిల్లలను, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల్ని గుర్తించి వారికి బాలామృతం, పౌష్టికా రము, వైద్య సేవలు అందించి వారిని నార్మల్ స్టేజ్ లోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణా తీసుకుంటున్నారో వారు ఇక్కడ నేర్చుకున్న అంశాలు అంగన్వాడి కేంద్రంలో ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. ఈ న్యూట్రిషన్ హెల్త్ ట్రా కింగ్ సిస్టం ద్వారా రోజువారి పర్యవేక్షణ, నెలవారి సేవలు, ఆహార సరుకుల నిర్వహణ, అంగన్వాడి సమాచారం, నివేదికలు, రిజిస్టర్లు మొదలైన వాటిని నమోదు చేసి మెరుగైన సేవలను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్, చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జయరాం, కృష్ణవేణి, ప్రియదర్శిని, రేణుక ,కాంతారావు, వెంకటేశ్వరమ్మ, విజయలక్ష్మి, సూపర్వై జర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ లలితకుమారి


హాజరైన అంగన్‌వాడీలు, ఇతర అధికారులు

## ప్రమాదకర క్వారీ లీజుపై అధికారుల ప్రజాభిప్రాయ సేకరణ

**-వారం రోజుల్లో అనుమతులు రద్దు చేయకుంటే ఉద్యమం చేపడతాం**
**-క్రషర్‌తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రైతులు**
**-క్రషర్‌ని రెన్యువల్ చేయకూడదు ఇంతటితో ఆపివేయాలి**
**-టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ**


ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్న అధనపు కలెక్టర్


ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ప్రజలు

**కొత్తూర్, నవంబర్ 15, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో సయ్యద్ ఖాజా పాషా రఫ్ స్టోన్ రోడ్ మెటల్ క్వారీ లీజు పునరుద్దరణపై మంగళ వారం అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు, పీసీబీ ఈఈ సంగీత సమక్షంలో స్టోన్ క్రషర్ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణలో 45మంది రైతులు, ప్రజాప్రతినిధులు స్టోన్ క్రషర్ వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయని తీవ్ర ఆందోళనతో కూడిన ఆవేధన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాలుష్ యం వల్ల శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని, క్వారీలో అక్రమంగా నిర్వహిస్తున్న ప్రమాదకర పేలుళ్ల వల్ల తమ గృహాలు చాలా తీవ్రంగా దెబ్బతినడంతో పాటు ఈ పేలుళ్ల తీవ్రతలకు ఇళ్లలోని కొన్ని భాగాలు కూలిపడి ప్రమాదాలకు లోనై అంగవైకల్యానికి గురవుతున్నారని, దీంతో పాటు అనేక పశువులు, పక్షులు కూడా మృతి చెందాయని, చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతుండడంతో పాటు పంటలు పాడవుతున్నాయని, కూరగాయాలు, పూలు రంగు మారుతున్నాయని, దీంతో వాటిని కొనుగోలు చేసేందుకు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో తాము ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నామన్నారు. వీరిలో ఎస్‌బి పల్లి మాజీ సర్పంచ్ ఎంఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ.... .స్టోన్ క్రషర్‌తో రాళ్లు పగుల గొట్టే క్రమంలో రాళ్లు ఎగిరి వచ్చి పక్కనే ఉన్న పంట పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులకు తగిలి గాయాలపాలవుతున్నారన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా క్వారీలో లోతైన తవ్వకాలు చేపట్టడంతో బోర్లలో నీళ్లు రావడంలో భూగర్భ జలాలు అడుగంటి చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోర్లలో నీళ్లు రావడం లేదని దీంతో పంటలు పండడానికి కష్టమవుతుందన్నారు. దీనికి సంబంధించి చుట్టుపక్కల ఉన్న 7 గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారి జడ్పీటీసీ లెటర్ ప్యాడ్‌పై సంతకాలతో కూడి వినతి పత్రాన్ని అధికారికంగా అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈసందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజాభిప్రాయ సేకరణలో 45 మంది రైతులు ప్రజలు పాల్గొనగా వీరిలో 43మంది వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుపుతూ ఈ కషాయాన్ని వ్యతిరేకించగా కేవలం ఇద్దరు మాత్రమే అనుకూలంగా అభిప్రాయాన్ని వెలిబుచ్చారని, ఈ అభిప్రాయ సేకరణ రికార్డు చేసి పై అధికారులకు పంపిస్తామని వారు వాటిని పరిశీలించి వారు క్రిషన్ లీజు పునరుద్దరణపై నిర్ణయం తీసుకుంటారన్నారు.

**నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన పీసీబీ ఈఈ సంగీత....**
ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన పీసీబీ ఈఈ సంగీత తన పేరు చెప్పడానికి ఇష్టపడలేదు. రిపోర్టర్లు మీ పేరేంటి అని అడుగగా సరే సరే అని చేతులు ఊపుతూ వెళ్లిపోయారు. వచ్చిన అధికారుల పేర్లు రాసుకోవడానికి అని అడిగితే కూడా సమాధానం చెప్పకుండా కారు ఎక్కి వెళ్లిపోయారు. అయితే కొత్తూర్ పరిసర ప్రాంతాల్లో పొల్యూషన్ పరిశ్రమలు ముఖ్యంగా ఐరన్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. వీటి నుంచి విపరీతమైన పొల్యూషన్ వచ్చి రైతులు కొత్తూర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అలాంటి విషయాలైనా అడుగుదామంటే పేరు చెప్పడానికి కూడా ఇష్టపడని ఆ అధికారి తమ సమస్యలు ఏం పట్టించుకుంటుందని అక్కడి ప్రజలు వాపోయారు.

## పార్కు, రోడ్డు స్థలాలను ఆక్రమణల నుంచి కాపాడాలి

**-అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : ఎంపిపి**

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామాల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రజలకు సేవలు అందించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో మంగళవారం అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామాల వారిగా పన్నుల వసూలు, అక్రమ నిర్మాణాలు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ జాబ్‌కార్డులు, ఉపాధి కూలీల, అభివృద్ది పనులపై ఆరా తీశారు. ఎంపిపి మాట్లాడుతూ అక్ర మ నిర్మాణాలను ఉపేక్షించకూడదని జరిగితే కార్యదర్శులే బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. పలు గ్రామాల్లోని లేఔట్లలో పార్కులు, సామాజిక స్థలాలు, రోడ్లు, గ్రామకంఠం, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురువుతున్నాయని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు పంచాయతీలను సందర్శించి అక్రమ కట్టడాలు జరుగకుండా సిబ్బందిపై అజమాయిషీ చేయాలని సూచించా రు. ఇంజనీరింగ్ కళాశాల పన్నుల బకాయిలు లక్షల రుపాయల్లో ఉన్నాయని నోటీసులు జారీ చేసి వెంటనే వసూలు చేయాలని, పన్నుల మధింపులో అక్ర మాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తిరిగి పన్నులు విధించాలని సూచించారు. వెంకటాపూర్ నాడెంచెరువు ఆక్రమణకు గురి కాకుండా ఎఫ్‌టిఎల్ హద్దులు వేయాలని జోడిమెట్ల వద్ద జాతీయ రహదారిపై నిర్మిస్తున్న కల్వర్టుల నుంచి వరదనీటిని దిగువకు వచ్చే విధంగా చూడాలని కల్వర్టుల పక్కన నిర్మాణాలు ఆపాలని ఇరిగేషన్ ఏఈకి సూచించారు. అక్రమ షెడ్లు, భవనాల వ్యవహారంలో ప్రజాప్రతినిధులు లక్షల రుపాయలు ముడుపులు పుచ్చుకొని మిన్నకుండిపోతున్నారని సిబ్బంది ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పలు గ్రామాల్లో ఇంజనీరింగ్ కళాశాలు, కేంద్రప్రభుత్వ రంగ సంస్థల నుంచి పన్నుల వసూలు తక్కువగా ఉండటంపై ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఎంపిడిఓ యేళ్ల అరుణ, ఎంపిఓ నందకిషోర్,పలు శాఖల ఏఈలు పల్లా వెంకట్‌రెడ్డి,పరమేశ్,హరిణి,పంచాయతీ కార్యదర్శులు శోభారాణి,ఉష,గౌతమి,వేణుగోపాల్‌రెడ్డి,మల్లా రెడ్డి, శ్రీనివాస్,లింగారెడ్డి,శశికుమార్,జ్యోతి,నరేశ్,బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## దేవాలయ నిర్మాణానికి విరాళాలు



శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న రాజు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 15,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో నూతనంగ నిర్మిస్తున్న శ్రీ అంజనేయస్వామి దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు రూ. 51వేల విరాళం అందజేశాడు. అలాగే ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి రూ. 15వేలు, ఉమ్మెంత్యాల గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి రూ.19 వేల తో బ్యాటరి,ఇన్‌వెటర్ విరాళంగా అదంజేశారు. దేవాలయ నిర్మానానికి తమ వంతు సహకారం అందజేసినందుకు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివారం గౌడ కులస్తులు వనభోజనానికి రండి

### -జోన్న రామకృష్ణ గౌడ్

**నాగారం నవంబర్ 15,ప్రభాతవార్త :** ప్రశాంతమైన వాతవరణంలో వన భోజనాలు ఘనంగా జరుపుకోవాలని నాగారం మున్సిపల్ గౌడ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జోన్న రామకృష్ణ గౌడ్ అన్నారు.9వ.వార్షిక కార్తీక మాసం పురస్కరించుకొని గౌడ కుటుంబ సభ్యులందరూ ఆదివారం శివ సాయి గార్డెన్స్‌లో జరగబోయే కార్తీక మాస వనభోజనాలకు గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని జొన్న రామకృష్ణ గౌడ్ కోరారు.ఈ కార్తీక మాస వన భోజనాలకు ప్రతి ఒక్క గౌడ కుటుంబ సభ్యులు సహకరిస్తునందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కీసర నవంబర్15,ప్రభాతవార్త :** కీసర మండల కేంద్రంలోని కీసర గ్రామంలో మంగళవారం నిరుపేద కుటుంబాలకు చెందిన నాయకపు సుకమ్మ,మొరుగు రాజు,గొడ్డలా లక్ష్మిలు మరణించడంతో వారి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి తన మల్లారెడ్డి సేవ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల చొప్పున 15వేల రూపాయలను అందజేశారు.ప్రతి నిరుపేదకి మల్లారెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్,ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,వార్డు సభ్యులు శీలం లలిత మల్లేష్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్తఫా ఆలీ,కీసర మండల మీడియా అధ్యక్షుడు గోరంటి ప్రవీణ్,టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు సుమన్ ,మండల యూత్ ఉపాధ్యక్షుడు బైండ్ల వెంకటేష్, టింకు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## 69వ.అఖిల భారత సహకార వారోత్సవాలు

**కీసర నవంబర్15,ప్రభాతవార్త :** 69వ.అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కీసర సంఘ కార్యాలయం ఆవరణలో చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి చేతులు మీదుగా సహకార పతాక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి,డైరెక్టర్లు మాలోత్ ధర్మ,కందాడి పోచిరెడ్డి,రామిడి శ్రీనివాస్ రెడ్డి,కామసాని మల్లారెడ్డి,సీఈఓ క్రిష్ణ రెడ్డి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధి దాతలు ముందుకు రావాలి



దాతను సన్మానిస్తున్న స్వాములు

**శంకర్‌పల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు 21రోజులుగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి దేవాలయంలో పడిమెట్లు చేయించడానికి రూ.25లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు శంకర్‌పల్లి మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్వేతాపాండురంగారెడ్డి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మత్స్యకార దినోత్సవ గోడ పత్రిక విడుదల



గోడ పత్రిక విడుదల చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 15, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో మంగళవారం మత్స్యకార దినోత్సవ గోడ పత్రికలను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుడిసె బాల్ రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 21వ తేదిన ప్రపంచ మత్సకార దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మత్స్యకార దినోత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

### సినీనటుడు కృష్ణ మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త**

సినీనటుడు, మాజీ ఎంపి కృష్ణ మృతిపట్ల తూంకుంట మున్సిపాల్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో సినీనటుడు కృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పి. లక్ష్మినారాయణ, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురళిగౌడ్, రాము, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



దేవరయాంజాల్‌లో సినీనటుడు కృష్ణ మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు

# ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యమే పసివాడే ప్రాణం తీసింది

**కొత్తూర్, నవంబర్ 15, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యం వల్లే తమ మూడు నెలల కుమారుడు రిత్విక్ చనిపోయాడని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్‌రావుకి రిత్విక్ తండ్రి చిటికెల మహేష్ మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫోన్ మాట్లాడుతూ.... తన కుమారుడికి వ్యాక్సిన్ హెవీడోస్ ఇచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతేకాకుండా గతంలో వ్యాక్సిన్ ఇచ్చిన చోట నల్లగా కమిలి గట్టిగా మారిందన్నారు. అక్కడ మళ్లి వ్యాక్సిన్ చేయొద్దని వేడుకోగా కనీసం తమ మాట వినకుండా అక్కడే తిరిగి వ్యాక్సిన్ చేసిందన్నారు. కేవలం మల్లమ్మ నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు చనిపోయాడని చెప్పాడు. తమ కుమారుడు తిరిగిరాడని మరెవరికి ఇలాంటి పరిస్థితి రావద్దని ఆమె పై ఫిర్యాదు చేస్తున్నామన్నారు. మల్లమ్మ ఎల్లప్పుడు ఫోన్ మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విధుల పట్ల అంకితభావం లేని మల్లమ్మను ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. గతంలోనూ కోవిడ్ వ్యాక్సినేషన్ సమయంలో కూడా ఆమె వ్యాక్సినేషన్ ఇవ్వాలని కారు ఆపగా ఆపిన వ్యక్తిపైకి



ఫిర్యాదు చేస్తున్న బాధితులు

కారు తీసుకెళ్లిందని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశాడు. ఉద్యోగంలో అంకితభావం, దయ, జాలిలేని మల్లమ్మను విధుల నుంచి తొలగించాలన్నారు. అప్పుడే తన కుమారుడికి జరిగినట్టు ఎవరికి జరగవద్దని తెలిపారు.

# వెంకటాపూర్‌లో ఎమ్మెల్యే శుభోదయం

### -అండర్ డ్రైనేజ్ శంకుస్థాపన



**మొయినాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శుభోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఉదయం 8 గంటల సమయానికి గ్రామానికి ఎమ్మెల్యే రావడంతో గ్రామ సర్పంచ్ పోర్ల మనోజ్‌కుమార్ ఎమ్మెల్యే యాదయ్యను గౌరవంగా శాలువాతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది, ఎమ్మెల్యే యాదయ్య ఈ కార్యాక్రమంలో భాగంగా గ్రామంలోని అన్ని వార్డుల్లో కాలినడకన పర్యటించారు. ప్రతి వార్డులో ఉన్న ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలోని పలువురిని వృద్దులను కలిసి ఆసరా ఫింఛన్‌లు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో అవసరమున్నటువంటి అండర్ డ్రైనేజ్ కోసం శంకుస్థాపన ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు, అనంతరం రైతులను కలిసి రైతు బంధు, అందరికి వస్తుందాని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం జేవంత్, శ్రీరామ్‌నగర్ ఎంపీటీసి పట్నం రాంరెడ్డి, మండల టీఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు జేవంత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల టీఆర్ఎస్ యువనాయకులు పూసల పరమేష్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# గ్రామాలకు కేంద్రం నుంచి నయా పైసా రావడం లేదు

### - ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, నవంబర్ 15, (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నామని, గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఫైనాన్స్ ద్వార నయాపైసా రాలేదని ఫరూక్ నగర్ జడ్పీటీసీ వెంకటరాంరెడ్డి కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. మంగళం జరిగిన జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఫరూక్ నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ... హంగులు హార్బాటాలతో గ్రామ పంచాయతీలకు కొత్త అకౌంట్లు తెరిపించి ఆరు నెలలు గడిచిన ఖాతాల్లో నయాపైస పడలేదని ఆయన విమర్శించారు. అకౌంట్ తెరిపించే సమయంలో అన్ని జీపీలకు పెన్‌డ్రైవ్ ఇచ్చారని, ఆ పెన్ డ్రైవ్ తప్పా ఇప్పటి వరకు నిధుల ఊసేలేదని ఆయన అన్నారు. ఫలితంగా గ్రామాల సర్పంచులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇక చిన్న గ్రామ పంచాయతీల్లో పరిస్థితి మరింతా ఇబ్బందికరంగా మారిందని, 15వ ఫైనాన్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

అనంతరం స్పందించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి చిన్న గ్రామా పంచాయతీల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి పనుల నిర్వాహణకు జిల్లా కలెక్టర్ నిధులు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని సభలో సభ్యులు వివరించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, వివిధ శాఖల అధికారులు, వివిధ మండల జడ్పీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో వైభవంగా చిరుతల భజన కార్యక్రమం



**తలకొండపల్లి నవంబర్15,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో చిరుతన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ....అంతరించిపోతున్న కళామతల్లి ఆట పోటీలను గ్రామంలో నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని ఈ చిరుతల భజన పోటీలను ఆటపాటలతో నిర్వహించడంతో గ్రామ ప్రజలు ఆనందాలతో ,ఉత్సాహాలతో గట్టుఇప్పలపల్లి గ్రామం వెల్లువిరిసిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఎస్ వెంకటేష్,మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ నూకం శేఖర్,సర్పంచ్‌లు హైమావతి రమేష్,నాగమణి లింగం,నరేందర్ గౌడ్,నాయకులు రేణురెడ్డి,శరత్ చంద్ర శర్మ,డేవిడ్,హరికిషన్ రెడ్డి,మహేందర్,శ్రీధర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,శివ యాదవ్,పవన్ వాల్మీకి ,మల్లేష్,మధు,పవన్,కృష్ణ,భజన బృందం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి నవంబర్15,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం నిరుపేద కుటుంబానికి చెందిన బేకరి లక్ష్మయ్య తండ్రి జంగయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ట్రస్ట్ ద్వారా సిమెంట్,తదితర సామాగ్రిన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.రాజేందర్ రెడ్డి,బి.రాఘవేందర్,శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువతను కాపాడాలి

### -జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

**యాచారం, నవంబర్ 15 ప్రభాతవార్త**

మత్తు పదార్థాలకు బానిస కాకుండా యువతను కాపాడాలని జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్‌లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కూడా గంజాయి, డ్రగ్స్, గుట్కా పానీయాలు గుట్టుచప్పుడు కాకుండా చెలామణి అవుతున్నాయన్నారు. 10-18 ఏళ్ల యువత గుట్కాలు, సిగరెట్లు ఇష్టానుసారంగా వాడుతూ దానికి అవుతున్నారన్నారు. దీంతో వారిని చక్కదిద్దేందుకు అధికారులు గ్రామాల్లో పూర్తిగా గుట్కా పానీయాల నిషేధాన్ని విధించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని కిరాణ షాపుల్లో గుట్కాలు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. యువతను వాటి బారి నుండి కాపాడడానికి అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. 10-15 ఏళ్ల పిల్లలంతా చక్కగా చదువుకుని తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకునే విధంగా తల్లిదండ్రులు, అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు.

## యాచారం శ్రీ రామాలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**యాచారం, నవంబర్ 15 ప్రభాతవార్త**

యాచారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ నిర్మాణానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకటరెడ్డి మంగళవారం రూ. 1,00,116ల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామాలయ నిర్మాణానికి సహకరించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల యాదయ్య(బ్రహ్మం), చీర శేఖర్, కొత్తపల్లి జంగారెడ్డి, బెల్లి లింగయ్య, మాదగోని మైసయ్యగౌడ్, ఆలూరి మల్లయ్యగౌడ్, గడల అంజయ్య, కమ్మరి పాండరి, వరికుప్పల లక్ష్మయ్య, దంత వెంకటేష్, దేరంగుల పాండు, విక్రమ్, సత్యం, స్వామి శ్రీను పాల్గొన్నారు.

## పిఎఫ్ ఆర్డీఎ చట్టాన్ని రద్దు చేయాలి

### -మరిపల్లి మహేష్, చాట్ల యాదగిరి

**యాచారం, నవంబర్ 15 ప్రభాతవార్త**

నూతన ఫించన్ పథకం అమలులో భాగంగా తీసుకువచ్చిన పిఎఫ్ ఆర్డీఎ చట్టాన్ని రద్దు చేయాలని పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరిపల్లి మహేష్, చాట్ల యాదగిరిలు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ పథకంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని తొలగించి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పిఎఫ్ఆర్డీఎ చట్టంలో నూతన పెన్షన్ నుండి బయటకు ఎలా రావాలో పేర్కొనకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల కొరత తీర్చాలి : జడ్పిటిసి

**తలకొండపల్లి నవంబర్15,ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,కలెక్టర్‌లను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరారు.ఉపాధ్యాయులు లేక విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని వెంబడే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర మంత్రిని అక్కడున్న అధికారులను జడ్పిటిసి వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ సమస్యలపై నిలదిశారు.



జిల్లా పరిషత్ సమావేశంలో సమస్యలపై నిలదిస్తున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్

## ప్రజా సమస్యల పరిష్కరానికి కృషి



**నాగారం నవంబర్15,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను పరిష్కరానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 15వ.వార్డు ప్రశాంత్ నగర్ కాలనీ సాయి బాబా కాలనీతో పాటు ఇతర కాలనీ ప్రజలకు రోడ్డు లేక సౌకార్యంగా ఉందని వివిధ కాలనీ ప్రజాలు స్థానిక కౌన్సిలర్‌కు మొరపెంటుకోన్నారు.వెంటనే స్పందించిన కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.మంగళవారం ప్రజాల శ్రేయస్సు కోసం రోడ్డుకు అడ్డంగా ఉన్న గొడను జెసిబి సహాయంతో కూల్చివేశారు.పదిమందికి ఉపయోగకరంగా ఉండేందుకు రోడ్డు విషయంలో సహకరించిన కమిషనర్ వాణిరెడ్డికి టిడి ఓ కరుణాకర్‌కు వార్డు పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు.

## డ్వాక్రా భవన్‌కు నిధులు మంజూరు చేయాలి



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కీసర నవంబర్15,ప్రభాతవార్త :** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ.వార్డులో డ్వాక్రా భవన్‌కు నిధులు మంజూ చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్,కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్‌లు మంత్రి మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వసిపతి శ్రీకాంత్ గౌడ్,కొత్త భాస్కర్ గౌడ్,మద్ది పాండు గౌడ్,దుర్గం సాయి నాథ్ గౌడ్,ఒర్సు రాములు,మహిళ నాయకురాలు సాయి లత,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలి



నాందార్‌ఖాన్‌పేట్‌లో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

**షాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఇంచార్జ్ బర్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని నాందార్‌ఖాన్‌పేట్‌లో గ్రామంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల నుంచి పాఠశాలలకు విద్యార్థులు పోవాలంటే బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని శంషాబాద్ డిపో మేనేజర్‌ను కలవగా వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి దైవభక్తి కల్గి ఉండాలి



శ్రీగురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురుస్వామికి చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి దైవభక్తి కల్గి ఉండాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దేవాలయాల పునరుద్దరణలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో గల అయ్యప్ప స్వామి దేవాలయం పున:నిర్మాణానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తనవంతు సాయంగా రూ.10లక్షల ఆర్థిక సహాయం దేవాలయం ప్రధాన గురువు శ్రీశ్రీశ్రీ సతీష్‌నాయర్ గురుస్వామికి చెక్కును అందజేశారు. ఈసందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.... ఆలయ పున:నిర్మాణానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో నందిగామ ఎంపీటీసీ కుమరస్వామి, మాజీ సర్పంచ్ రామన్న, బండ్లగూడ జాగీర్, మున్సిపల్ కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు దర్పల్లి రవీందర్‌గౌడ్, లక్ష్మయ్యయాదవ్, హరీజీవన్, దుర్గయ్యగౌడ్, నరసింహ్మా, కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, జంగయ్యగౌడ్, శ్రీను,మల్లేష్, అంజిరెడ్డి, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించండి

### -మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి

**దోమ నవంబర్ 15 ప్రభాతవార్త :** ప్రైవేటు ఆసుపత్రి వారు మారుమూల గ్రామాలలో సైతం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు.మంగళవారం దోమ మండల కేంద్రంలో పర్గి శారదా ఆసుపత్రివారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించగా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లయాదయ్య తో కలిసి ఉచిత వైద్యశిబిరంను ప్రారంబించారు.ఈ సందర్బముగ వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను డబ్బుతో ముడిపెట్టకుండా ఆరోగ్యక్షేమం కోసం కృషి చెయ్యాలని సూచించారు.కార్పొరేట్ ఆసుపత్రివారు గ్రామలలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వాలు ఆదేశించాలని కోరారు.పర్గిలో నూతనంగా ఏర్పాటు చేసిన శారదా ఆసుపత్రి మారుమూల గ్రామాలలో ఉచితవైద్యశిబిరం ఏర్పాటు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారనితెలిపారు.ఈ కార్యక్రమంలో పర్గిశారదా ఆసుపత్రి సిబ్బంది,దోమ గ్రామ ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.




వైద్య శిబిరంలో సర్పంచ్, గ్రామస్తులు

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



**చౌడపూర్ నవంబర్15,ప్రభాతవార్త :** మండల కేంద్రం చౌడపూర్‌లో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పర్యటించి పలు రకాల పంటలను పరిశీలించారు. రైతులు నమోదు చేసుకున్న పంటల సర్వే నెంబర్ ఆధారంగా పంటలను పరిశీలించి రైతులు వరి కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చేటప్పుడు తేమశాతంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యాసంగి పంటలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర సర్వేనెంబర్ ప్రకారంగా నమోదు చేసుకోవాలని తెలిపారు. చౌడపూర్ సర్పంచ్ కొత్త రంగారెడ్డి తయారు చేసిన సేంద్రియ రసాయనం, వేస్ట్ డికంపోజర్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి కిసాన్ పథకంకు అర్హులైన రైతులందరూ తప్పకుండా దరఖాస్తూ చేసుకుని, ఈకేవైసీ నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్, ఎంపిటిసి శంకర్, రాజశేకర్ గౌడ్, గౌస్, వెంకటేష్, పవన్, రైతులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి



**చౌడపూర్ నవంబర్15,ప్రభాతవార్త :** పోడు భూముల హక్కుల కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు సంబంధించిన అటవీ భూముల సర్వే పనులను వేగవంతం చేసి ,త్వరగా నివేదిక ఇవ్వాలని ఆర్డిఓ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని మందిపాల్, మక్త వెంకటాపూర్ కొత్తపల్లి తండాలకు సంబంధించిన ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డివో విజయలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అశోక్ కుమార్, డిఐ శివకుమార్, డిటిడిఓ కోఠా, బీట్ ఆఫీసర్ లక్ష్మణ్, డేవిడ్, లింగప్ప, వెంకటగిరి, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న హైదరాబాద్ డీపో మేనేజర్

**శంకర్‌పల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ డిపో మేనేజర్ అండాలు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 10వ తరగతి వరకు బాలికలకు, 7వ తరగతి వరకు బాలురకు ఉచితంగా బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, వికలాంగులకు 50శాతం రాయితీ ఉంటుందన్నారు. పంచరామాలకు డెక్కన్ బస్సులను నడుపుతున్నామన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**శంకర్‌పల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి బీజేపీ నాయకులను చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కలిసి పార్టీ గురించి చర్చించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2023లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు లచ్చగారి ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలాన్ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బిర్ల సురేష్, జిల్లా నాయకులు ఏనుగు నర్సింహ్మారెడ్డి, జైరాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, జనరల్ సెక్రటరీలు నరేష్‌కుమార్, గుంతల రాంరెడ్డి, రాజ్‌కుమార్, రాజేందర్‌సింగ్, రామకృష్ణ రెడ్డి, నాయకులు వీరేందర్, మచ్చేందర్, శశికాంత్‌రెడ్డి, లోకేష్‌యాదవ్, కేశవ్, నాయకులు ఉన్నారు.

## ఆకట్టుకున్న టీఎల్‌ఎం మేళా ప్రదర్శన

**కొడంగల్, నవంబర్ 15 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఐనాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన టీఎల్‌ఎం మేళా ఎంతగానో ఆకట్టుకుంది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జన్మదినమైన నవంబర్ 11ను జాతీయ విద్యా దినోత్సవ నిర్వహణలో భాగంగా పాఠశాలలో టీఎల్‌ఎం మేళా ప్రదర్శన నిర్వహించారు. టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్స్ వాడకం విద్యార్థుల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడమే కాకుండా ఉపాధ్యాయుడిని సమర్థవంతంగా చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ అన్నారు. విద్యార్థులకు ఖచ్చితమైన భావనను అందించడానికి పాఠాన్ని ఆసక్తికరంగా రూపొందించడంలో టీఎల్‌ఎం ప్రధాన పాత్ర పోషిస్తుందని పాఠశాల ఉపాధ్యాయురాలు మౌనిక అన్నారు. టీఎల్‌ఎం మేళాలో వివిధ రకాల గణాంకలు తెలిపే చిత్రాలతో విద్యార్థులకు సులువుగా అర్థమవుతుందన్నారు, కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటి చెర్మేన్ అమ్మ తమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



టీఎల్‌ఎం మేళాలో ప్రదర్శనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: జడ్పీచైర్మన్

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా కూడా లేవని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ రైతువేదికలో మంగళవారం ఆయన రైతు భీమా చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన రైతు రాచకట్ల రవి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈమేరకు రైతుభీమా పథకం కింద ఎల్ఐసీ ద్వారా రూ.5 లక్షలు మంజూరు కావడంతో మృతుని భార్య అండాలుకు జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి చేతుల మీదుగా చెక్కు అందజేశారు. వ్యవసాయభూమి కల్గిన రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం రైతుభీమా కల్పించి ఐదు లక్షలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా ఆర్‌బిఎస్ సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, మండల వ్యవసాయాధికారి ఎంఏ. బాసిత్, సర్పంచ్ కాలేరు సురేశ్, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, ఏఈఓ సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, గ్రామరైతుబంధు సమన్వయకర్త కొమిరెడ్డి ఇంద్రారెడ్డి, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, ఎర్రోల్ల శ్రీనివాస్, పూస నంద కుమార్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, నీటిసంఘం మాజీ చైర్మన్



ఎదులాబాద్‌లో మృతిచెందిన రైతు రవి భార్యకు రైతుభీమా చెక్కును అందజేస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

సింగారం సుక్కయ్య, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆరుట్ల బాల్‌రాజ్, గుమ్మడి నర్సింహ్మ, ఉదారి సత్యనారాయణ, నరేశ్, కట్ట నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయంతం చేయండి

-పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్ పిలుపు



పిడిఎస్‌యు 22వ మహాసభలను జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్

**చేవెళ్ల, నవంబర్ 15, ప్రభాతవార్త** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 22వ మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో డిసెంబంబర్ 1,2, 3వ తేదిలల్లో నిజామాబాద్‌లో నిర్వహించే పిడిఎస్‌యు 22వ మహసభలను జయప్రదం చేయాలని పోస్టర్లును విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ గత సంవత్సరాలుగా విద్యార్థుల నాణ్యమైన హక్కులకు పాడుతున్నామన్నారు. ఉచిత నాణ్యమైన శాస్త్రీయమైన విద్యాకావాలని కామన్ విద్యావిదానం కోసం పోరాడుతుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటిలో పురుడుపోసుకున్న పిడిఎస్‌యు దేశంలో, రాష్ట్రంలో విద్యారంగా అభివృద్ధి కోసం పోరాడుతూ సమాజ మార్పు కోసం నిరంతరం పరితపిస్తుందన్నారు. రోజు రోజుకు విద్యావిధానం సంతలో సరుకులాగా మార్పు చెందుతూ కార్పొరేట్ కబంద హస్తాల్లో కురుకుపోతున్నటువంటి పరిస్థితన్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైనటువంటి ఉచిత నిర్బంద విద్యాహక్కులను ప్రభుత్వమే ఉచితంగా అందించాలన్నారు. విద్యార్థులు సహసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి శ్రీకాంత్, సురేష్, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-తహసీల్దారు మోహన్

**పూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త :** బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని తహశీల్దారు మోహన్ పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో తహశీల్దారు అద్యక్షతన మండల చైల్డ్‌లైన్ అడ్వైజరీ కమతి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం బాలలహక్కు వారిని పాఠశాలల్లో విద్యను అభ్యసించే విదంగా ప్రోత్సహించాలని వివరించారు. బాల్య వివాహాలు చేసిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలపై వేదింపులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని వివరించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా తమకు సమాచారం అందించాలని కోరారు. అందరి సహాకారంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమౌతుందని పేర్కొన్నారు. బాలలకు ఎలాంటి సమస్యలు వచ్చినా 1098,100 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిశ్చందర్, ఎంపిడిఓ సూపరింటెండెంట్ వరలక్ష్మీ, వైద్యాధికారి సుధాకర్‌రెడ్డి. చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎపిఎం బందయ్య, చైల్డ్‌లైన్ మండల ఇంచార్జీ వెంకటేశ్, షఫి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న తహసీల్దారు మోహన్, పక్కన ఎంఈఓ హరిశ్చందర్ తదితరులు

# గీతకార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర గీతపనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్
-డిసెంబరు 9,10తేదీలలో ప్రతినిధుల మహాసభలు
-శామీర్‌పేటలో పోస్టర్‌ను ఆవిష్కరించిన వైనం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త** గీతకార్మికుల సమస్యల పరిష్కారం రాష్ట్ర గీతపనివారల సంఘం కృషి చేస్తుందని తెలంగాణ గీతపనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ గీతకార్మికల పనివారల సంఘంకు 65సంవత్సరాల చరిత్ర ఉందని, గీతకార్మికుల, కల్లువృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతుందని ఆయన అన్నారు. మంగళవారం శామీర్‌పేట మినీస్టేడియంలో మేడ్చల్ జిల్లా గీతపనివారల సంఘం కమిటీ సమావేశం జిల్లా గౌరవాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ డిసెంబరు 9,10 తేదీలలో జరిగే మహాసభల పోస్టర్‌ను ఆయన విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభాకర్ మాట్లాడుతూ గీతకార్మికులు ఎదర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకోవటానికి, హక్కుల సాదన కోసం డిసెంబరు 9,10తేదీలలో మహాసభ జిల్లాలోని మేడిపల్లి మండలం ఫీర్జాదిగూడలోని బండి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తుననట్లు తెలిపారు. గీతకార్మికులు, కల్లువృత్తిదారులు అందరు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గీతకార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం నుంచి ఎక్స్‌గ్రేషియా 5లక్షలు, 5ఎకరాల భూమి వనం పెంపకం కోసం, పెన్షన్ 2వేల రూపాయలు వంటి వాటిని సాధించటం జరిగిందన్నారు. వచ్చె నెలలో జరుగనున్న మహాసభల్లో ఎక్స్‌గ్రేషియాను 10లక్షలకు పెంచాలని, గీతా సంఘాలకు వనం పెంపకానికి 10ఎకరాల భూమిని కేటాయించాలని, పెన్షన్ 5వేల రూపాయలు ఇవ్వాలని ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ వచ్చె నెలల జరగనున్న గీతకార్మికుల మహాసభలను అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా కార్యదర్శి యాదగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.రాములుగౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్‌గౌడ్, ఆర్.వెంకటేశగౌడ్, ఎ.నిరంజన్‌గౌడ్, లింగం, బండి బాల్‌రాజ్‌గౌడ్, దూడల యాదగిరిగౌడ్, ఆర్.నర్సింలుగౌడ్, ఎం.వెంకటేశ్‌గౌడ్, వి.నాగరాజుగౌడ్, డిజి మురళీగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని మినీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం జిల్లా కమిటీలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆ కమిటీ అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, పాల్గొన్న డిజి సాయిలుగౌడ్, పలువురు నాయకులు

## అంగన్‌వాడీల్లో ప్రత్యేక మరమ్మతులు చేపట్టాలి : జడ్పిటిసి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్‌రెడ్డి.

**షాద్‌నగర్, నవంబర్ 15, (ప్రభాతవార్త) :** జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక మరమ్మతులు చేపట్టాలని జిల్లా స్త్రీ శిశుసంక్షేమా శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి మంగళవారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక మరమ్మతులు చేపట్టాలని, పాఠశాలల సమయాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, పాత విద్యుత్ స్తంభాలను మార్చాలని, అర్హులైన రేషన్ కార్డుదారులు నష్టపోకుండా అధికారులు నిర్ధారించాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని పలు అంశాలపై ఆయా శాఖల అధికారులను కోరారు. అదే విధంగా 21 ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయించకుండా మద్యం దుకాణాలు నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా కట్టుబడి ఉండేలా చూసుకోవాలని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ సహయ సహకారాలతో మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషి చేస్తున్న జడ్పీటీసీ తాంద్రవిశాలశ్రావణ్‌రెడ్డిని జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, సభలోని సభ్యులందరు అభినందిస్తూ కొనియాడారు. ఈ సమావేశంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, వివిధ మండలాల జడ్పీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తలకొండపల్లి నవంబర్15,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం వరధాన్యం కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తలకొండపల్లి మాజీ ఎంపిపి టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. తలకొండపల్లి మండల పరిధిలోని చక్కాపూర్ గ్రామంలో బుధవారం ఉదయం 9గంటలకు తలకొండపల్లి మండల కేంద్రంలో 10 గంటలకు, వెల్జాల్ గ్రామంలో 11గంటలకు వరి ధాన్యం కేం ద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల వరి ధాన్య రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## 20న తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త** ఈ నెల 20వ తేదీన మేడ్చల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు ఎండి అప్జల్‌ఖాన్ తెలిపారు. ఈ నెల 20వ తేదీన శామీర్‌పేటలో ఉదయం 11గంటలకు తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాన ఉద్యమకారులకు జరుగుతున్న అన్యాయాలను సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకవెళ్లటానికి తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనాలని ఆయన కోరారు.

## నాయిబ్రాహ్మణుల వృత్తికి ఆటంకం కలుగకుండా ప్రభుత్వం జిఓలు తీసుకరావాలి



శామీర్‌పేట మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణల వృత్తికి ఆటంకం కలుగకుండ న్యాయం చేయాలంటూ వినతిపత్రంను అంబేద్కర్ విగ్రహంకు అందజేసి నిరసనలు తెలిపిన నాయిబ్రాహ్మణుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త** నాయిబ్రాహ్మణుల కులవృత్తికి పారిశ్రామిక వేత్తల నేచర్స్ సంస్థలు ఆటంకంగ మారుతున్నట్లు, వాటిని అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారికి అన్యాయం జరగకుండ జిఓలు తీసుకవచ్చి నాయిబ్రాహ్మణులను ఆదుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినూత్న తీరులో వినతిపత్రం అందజేసి నాయిబ్రాహ్మణులు నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిటుకుల సత్యంనాయి, శామీర్‌పేట మండల అధ్యక్షులు ఉద్దెమర్రి కృష్ణనాయి, గోపాల్‌నాయి, రమేశ్‌నాయి, వెంకటేశ్, బిక్షపతి, అప్పలరాజు, దిలీప్, నాగేశ్, భరత్, పవన్, పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు

-బస్తీ సంపర్క్ అభియాన్‌లో నాయకులు



పోతరాజుగూడెంలో కేంద్రప్రభుత్వ పథకాలను తెలియజేస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్గుతుందని మేడ్చల్ జిల్లా దళితమోర్చ అధ్యక్షులు- మాజీ ఎంపిటిసి కప్పరగళ్ల కరుణాకర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ అనుబంధ గ్రామం పోతరాజుగూడెం గ్రామంలో బిజెపి దళితమోర్చ మండల అధ్యక్షులు సంకు మల్లేశ్ ఆధ్వర్యంలో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. జిల్లా దళితమోర్చ అధ్యక్షులు కరుణాకర్ విచ్చేసి బిజెపి సర్కారు సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయాలను, మోసాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, దళితమోర్చ నాయకులు కూరం లింగం, గ్యార చిరంజీవి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, నవంబర్ 15, (ప్రభాతవార్త) :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. స్తానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, జడ్పీటీసీ రాగమ్మలు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు, తమ తమ అభివృద్ధి నివేదికలతో యుక్తంగా విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండల ప్రాధేశిక సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

- మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి



క్రీడలను సందర్శించిన మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 15, ప్రభాతవార్త ః** క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడుతాయని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని చెక్‌పోస్ట్ వద్ద గల మిని స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను చైర్ పర్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, యువకుడు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం ఏర్పడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఏర్పడుతాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారు సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనె ప్రతి ఒక్కరు స్ఫూర్తిని కనబర్చి ఆడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సఫీఉల్లా, ఇండస్ట్రియల్ సంఘం అధ్యక్షుడు బాసిత్, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నటుడు కృష్ణ మృతి..అభిమానుల సంతాపం



చౌదరిగూడలో కృష్ణకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న అభిమానులు

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** నటుడు సూపర్‌స్టార్ కృష్ణ మృతిచెందడంతో ఆయన అభిమానులు తీవ్ర దిగ్ర్భాంతికి లోనయ్యారు. ఘట్‌కేసర్ మండలంలో మంగళవారం పలు గ్రామాల్లో కృష్ణ మరణంపై అభిమానులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కృష్ణ చిత్రపటానికి పూలమాళలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చౌదరిగూడలో కృష్ణ అభిమానులు రెండు నిముషాలు మౌనం పాటించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, నాయకులు డానియల్, నాగేశ్, మల్లేశ్, నరేశ్, ప్రమోద్, రాజు, నరేశ్‌లు పాల్గొన్నారు. ఎదులాబాద్‌లో కృష్ణ చిత్రపటానికి ఎంపిటిసి గట్టగళ్ల రవి, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, సామల అమర్, జంగయ్య, ఓంప్రకాష్, నరేశ్‌లు నివాళులు అర్పించారు.

## జగ్గంగూడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త** జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంకు భూమి పూజ (ముహూర్తం) చేసినట్లు జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు 7లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, కార్యదర్శి పద్మ, వార్డుసభ్యులు భూపాల్‌రెడ్డి, జహంగీర్, సాయిబాబు, నాయకులు నాగరాజు, రమేశ్, శివ, బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగరాజుగుప్త, భద్రారెడ్డి, సత్యనారాయణ, జంగయ్య, మహిపాల్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, నాజర్, వరకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, కృష్ణరెడ్డి, బాల్‌రాజ్, పరమేశ్, పాల్గొన్నారు.



జగ్గంగూడలో గ్రామపంచాయతీ పరిధిలో అండర్ గ్రౌంఢ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం చేసిన సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్న ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, పలువురు వార్డుసభ్యులు, నాయకులు